

నెల్లికుదురు: ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



మహబూబాబాద్‌లో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



మహబూబాబాద్ రూరల్: ఈదులపూసపల్లిలో బారులు తీరిన ప్రజలు

- మహబూబాబాద్ నియోజకవర్గంలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్
- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- ఓటు వేసేందుకు ఉత్సాహం చూపిన యువత
- ఓటు వేసిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

# ప్రశాంతంగా పోలింగ్



గూడూరు: మారుమూల అటవీప్రాంతం మట్టెవాడ గ్రామంలో బారులు తీరిన ఓటర్లు



మహబూబాబాద్, నవంబర్ 30: మహబూబాబాద్ నియోజకవర్గంలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. పలు చోట్ల ఉదయం మందకొడిగా సాగగా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు భారీగా తరలి వచ్చారు. దీంతో పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లకు స్లిప్‌లు అందజేసి వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అంకాశం కల్పించారు. మొదటి సారి ఓటు వేసిన వారు సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు-సంధ్య దంపతులు, బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్-సీతామహాలక్ష్మి దంపతులు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి-సౌజన్య దంపతులు, కలెక్టర్ కే శశాంక, ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో ఉదయం 10 గంటల వరకు 11.16 శాతం పోలింగ్ నమోదైంది. 11 గంటల వరకు 26.91 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 44.81 శాతం, 3 గంటల వరకు 62.78 శాతం ఓటింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. మధ్యాహ్నం తర్వాత అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటింగ్‌లో భారీగా పాల్గొన్నారు. ప్రతి కేంద్రం వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలు మొహరించాయి. ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్ పర్యవేక్షించారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రెడ్యాల, కంబాలపల్లి, గడ్డిగూడెం తండా, జమాండ్లపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్ర 5 గంటల తర్వాత సైతం కేంద్రంలో ఓటర్లు భారీ సంఖ్యలో ఉండడంతో అందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు.

***కేసముద్రంలో..***

కేసముద్రం: మండలంలో 51 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిసింది. సమస్యాత్మకమైన కాట్రపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బీఎస్‌ఎఫ్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఉప్పరపల్లి, కేసముద్రం విలేజి గ్రామాల్లో పోలింగ్ విధానాన్ని పరిశీలించారు. 52వ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు తీరడంతో సాయంత్రం 5 గంటల తర్వాత సిబ్బంది గేట్లు మూసి వేసి క్యూలో ఉన్న వారికి పోల్ చీటీలు అందించారు. ఉప్పరపల్లిలోని 92, ధన్నసరిలోని 93వ కేంద్రాల్లో 5 గంటల తర్వాత ఓటర్లు బారులు తీరారు.

***పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్పీ***

నెల్లికుదురు: మండలంలోని 44 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మేచరాజుపల్లి 68వ పోలింగ్ కేంద్రంలో గంట పాటు ఈవీఎం మొరాయించింది. మండల వ్యాప్తంగా 85 శాతం పోలింగ్ జరిగినట్లు అంచన. నెల్లికుదురు, రాజులకొత్తపల్లి, మునిగలవీడు, మేచరాజుపల్లి, శ్రీరామగిరి, కాస్యతండాల్లో పోలింగ్ సమయం ముగిసే సమయానికి ఓటర్లు బారులు తీరడంతో వారికి ఓటు వేయడానికి అనుమతించినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాజు తెలిపారు. 68 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించగా టెక్నీషియన్ మరమ్మతు చేసి పోలింగ్ ప్రక్రియను కొనసాగించినట్లు తెలిపారు. 138, 139, 140, 141 కేంద్రాల్లో పోలింగ్ పక్రియను బీఆర్‌ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ పరిశీలించారు. నెల్లికుదురు పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ పరిశీలించారు.



***ఇనుగుర్తిలో..***

ఇనుగుర్తి: మండలంలోని చిన్ననాగారంలో 77వ బూత్‌లో ఈవీఎం కాసేపు మొరాయించిందని, మరమ్మతుల అనంతరం ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ జరిగిందని తహసీల్దార్ తోట సూర్యనారాయణ తెలిపారు.

***గూడూరులో..***

గూడూరు: మండలంలో 75శాతం పైగానే ఓటింగ్ నమోదైనట్లు సమాచారం. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయోధ్యపురం గ్రామ వాసి రూపురెడ్డి మనోహర్ రెడ్డి రెండు నెలల క్రితం అమెరికాకు వెళ్లారు. ఓటు వేసేందుకు అమెరికా నుంచి వచ్చి ఓటు వేశాడు.

***గంగారంలో 90శాతం ఓటింగ్***

గంగారం: మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీల్లో 8,820 మంది ఓటర్లు ఉండగా, 17 సెంటర్లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండలంలో 90శాతం ఓటింగ్ నమోదైంది.



నెల్లికుదురులో వృద్ధుడిని ఓటు వేసేందకు తీసుకెళ్తున్న వలంటీర్లు



గంగారాం: పందెంలో పోలింగ్ సెంటర్‌లో వృద్ధురాలిని వీల్‌చైర్‌పై ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న బీఎల్వో రవికుమార్



అమెరికా నుంచి వచ్చిన ఓటు వేసిన మనోహర్‌రెడ్డి



ఇనుగుర్తి: ఓటు వేసినట్లు వేలు చూపుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్



కేసముద్రం: ఓటర్లకు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



తొలిసారి ఓటు వేసిన యువత



మహబూబాబాద్: ఓటు హక్కు వినియోగించుకొని ఇంకు పూసిన వేలు చూపుతున్న మహిళలు



గంగారం: కోమట్లగూడెంలో ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు



కేసముద్రం: అమీనాపురంలో బారులు తీరిన ఓటర్లు



ఇనుగుర్తి: ఓటుహక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు